# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

శనివారం | 28 జూన్ 2025 | పేజీలు 8




## 150 ప్రాంతాల్లో సొంత భవనాల నిర్మాణం

ప్రస్తుతం అన్నపూర్ణ కేంద్రాలు రోడ్డు పక్కన తుప్పు పట్టిన షెడ్లలో కొనసాగుతున్నాయి. అలా కాకుండా అధునాతన హంగులతో పక్కా భవనాలు నిర్మించేందుకు జీహెచ్ఎంసీ సిద్ధమవుతోంది. కొత్త భవనాల్లో కస్టమర్లు కూర్చొని టిఫిన్, భోజనం చేసేలా సీటింగ్ అరేంజ్ మెంటు కూడా ఉంటుంది. దీంతో పాటు తాగునీటి వసతిని కల్పిస్తారు. ప్రస్తుతం హైదరాబాద్ మహానగరంలో 150 అన్నపూర్ణ క్యాంటీన్లున్నాయి. వీటి సంఖ్యను పెంచేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రస్తుతం 11 ప్రాంతాల్లో సీటింగ్ క్యాంటీన్లను పునరుద్ధరించనున్నారు. 40 ప్రాంతాల్లో 40ఐ10 అడుగుల, 99 చోట్ల 20ఐ10 ఫీట్ల విస్తీర్ణంలో ఈ క్యాంటీన్లను నిర్మించనున్నారు. ఇందు కోసం రూ. 10 కోట్లు వెచ్చించాలని జీహెచ్ఎంసీ భావిస్తోంది. ప్రస్తుతం ఈ కేంద్రాలకు హరే కృష్ణ ఫౌండేషన్ భోజనాన్ని సరఫరా చేస్తోంది. టిఫిన్స్ బాధ్యత కూడా అదే సంస్థకు అప్పగించారు.

-2 లో

# రూ. 5కే బ్రేక్ ఫాస్ట్, లంచ్..

## అన్నపూర్ణ క్యాంటీన్లకు కొత్త రూపు

- సీటింగ్ అరేంజ్ మెంట్ తో పక్కా భవనాలు
- ఇందిరా క్యాంటీన్లుగా నామకరణం
- పక్కా భవనాల కోసం రూ. 10 కోట్లు
- లంచ్, బ్రేక్ ఫాస్ట్ బాధ్యత హరేకృష్ణ ఫౌండేషన్ కే
- పర్యవేక్షణకు ప్రత్యేక స్టాండింగ్ కమిటీ
- ఫస్ట్ ఫేజ్ మెనూలో ఉప్మా, ఇడ్లీ!

-2 లో

## భర్తలను భార్యలే హత్య చేస్తున్నారు: వీహెచ్ ఆవేదన

- వివాహేతర సంబంధాల వల్లే దారుణాలు జరుగుతున్నాయన్న వీహెచ్
- కుటుంబ వ్యవస్థను కాపాడుకోవాలని ప్రజలకు పిలుపు
- తల్లిదండ్రులను, భర్తలను చంపొద్దని హితవు

హైదరాబాద్ పెన్ పవర్:సమాజంలో కుటుంబ బంధాలు దెబ్బతింటున్నాయని, ఒకప్పుడు భర్త క్షేమాన్ని కోరుకున్న భార్యలే ఇప్పుడు వారి ప్రాణాలు తీస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వి. హనుమంతరావు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవలి కాలంలో వివాహేతర సంబంధాల మోజులో

-3 లో



## జీవో 49ను తాను మొదటి నుంచీ వ్యతిరేకిస్తున్నాం



- మావోయిస్టుల ఆరోపణలపై మంత్రి సీతక్క స్పందన
- మావోల ఆరోపణలను తీవ్రంగా ఖండించిన మంత్రి
- ఆదివాసుల జోలికి వెళ్లొద్దని అటవీ అధికారులకు ఆదేశాలిచ్చామన్న సీతక్క

హైదరాబాద్ పెన్ పవర్:ఆదివాసీల హక్కుల విషయంలో మావోయిస్టులు చేసిన ఆరోపణలపై తెలంగాణ మంత్రి సీతక్క స్పందించారు. తన మూలాలను తాను ఎన్నడూ మరచిపోలేదని, ఆదివాసీల పక్షాన నిలబడతానని ఆమె స్పష్టం చేశారు. ములుగులో విలేకరులతో మాట్లాడిన ఆమె, మావోయిస్టులు తనపై చేసిన విమర్శలను ఖండించారు. ఎవరైనా సరే వాస్తవాలు మాట్లాడాలని మావోయిస్టులకు పరోక్షంగా హితవు పలికారు.

-2 లో

### మాదాపూర్ సున్నం చెరువుపై విస్తుపోయే విషయాలు..

## ప్రజలకు హైడ్రా హెచ్చరిక

- హైదరాబాద్ మాదాపూర్ సున్నం చెరువులో భారీగా సీసం కాలుష్యం
- పరిమితికి 12 రెట్లు అధికంగా ఉన్నట్లు హైడ్రా అధ్యయనంలో వెల్లడి
- చెరువు నీటిని నిత్యావసరాలకు కూడా వాడొద్దని తీవ్ర హెచ్చరిక
- ఆ ప్రాంతంలోని భూగర్భ జలాలు కూడా అత్యంత ప్రమాదకరం
- నగరంలోని ఆరు చెరువుల పునరుద్ధరణలో భాగంగా సర్వే

హైదరాబాద్ పెన్ పవర్:హైదరాబాద్ నగరంలోని మాదాపూర్‌లో గల సున్నం చెరువు నీరు అత్యంత ప్రమాదకరంగా మారినట్లు తాజా అధ్యయనంలో వెల్లడైంది. ఈ చెరువు నీటిలో పరిమితికి మించి ఏకంగా 12 రెట్లు



### తెలంగాణ ప్రభుత్వానికి

## హైకోర్టు నోటీసులు


- తెలంగాణలో పురపాలక ఎన్నికల నిర్వహణలో జాప్యం
- జోక్యం చేసుకున్న ఉన్నత న్యాయస్థానం
- రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ
- ఎన్నికలు ఎందుకు ఆలస్యమయ్యాయో చెప్పాలని ఆదేశం
- తదుపరి విచారణను ఈ నెల 11వ తేదీకి వాయిదా

-3 లో



# విద్యార్థులతో అక్షరాభ్యాసం చేయించిన రాజ్ కుమార్ రెడ్డి





## ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం

**ధన్వాడ, పెన్ పవర్ జూన్ 26:** నారాయణపేట జిల్లా ధన్వాడ మండలం కంసాన్ పల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి.. ఫౌండేషన్ సభ్యులతో కలిసి హాజరై విద్యార్థినీ విద్యార్థులతో అక్షరాభ్యాసం చేయించారు. అంతకుముందు తల్లిదండ్రులకు విద్యార్థినీ విద్యార్థులు పాదపూజ చేశారు. అనంతరం రాజ్ కుమార్ రెడ్డిని పాఠశాల ఉపాధ్యాయులు, యువకులు, విద్యార్థులు శాలువలతో ఘనంగా సత్కరించారు.

**సమస్యలను ఏకరువు పెట్టిన పాఠశాల నిర్వాహకులు**

పాఠశాలలో అనేక సమస్యలు నెలకొన్నాయని, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలరాజు, ఉపాధ్యాయులు రాజ్ కుమార్ రెడ్డికి విన్నవించారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను లిఖితపూర్వకంగా రాసి ఇస్తే వాటిని దశలవారీగా పరిష్కరిం చేందుకు చర్యలు తీసుకుంటానని రాజ్ కుమార్ రెడ్డి హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్ర ధానోపాధ్యాయులు బాలరాజు, ఉపాధ్యాయు రా ళ్లు శ్వేత, రోజా, అధిక సంఖ్యలో గ్రామానికి చెం దిన పెద్దలు, యువకులు, విద్యార్థినీ విద్యా ర్థులు, వారి తల్లిదండ్రులు, ఫౌండేషన్ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, నర్సింహ నాయుడు, అశోక్, ఎం.సంతోష్, కృష్ణ యాదవ్, వై.సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## రూ. 5కే బ్రేక్ ఫాస్ట్, లంచ్ .. అన్నపూర్ణ క్యాంటీన్లకు కొత్త రూపు

**హైదరాబాద్ పెన్ పవర్:** అన్నపూర్ణ కేంద్రాలకు అధునాతన హంగులు రానున్నాయి. ప్రస్తుతం రూ. 5కు మధ్యాహ్నం భోజనం మాత్రమే అందిస్తున్నారు. ఇకపై ఉదయం వేళ బ్రేక్ పాస్ట్ కూడా అందించేందుకు జీహెచ్ఎంసీ ఏర్పాట్లు చేస్తోంది. మధ్యాహ్నం పూట భోజనం కూడా అందించేందుకు ప్లాన్ చేస్తోంది. గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో, ముఖ్యమంత్రిగా కిరణ్ కుమార్ రెడ్డి ఉన్నప్పుడు భాగ్యనగరంలో "అన్నపూర్ణ" పేరుతో క్యాంటీన్లు ఏర్పాటయ్యాయి. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి రాజధానికి వస్తున్న పేదలు మధ్యాహ్నం పూట అన్నపూర్ణ క్యాంటీన్లలోనే భోజనం చేస్తున్నారు. వీటిని ఇందిరా క్యాంటీన్లుగా మార్చాలని నగరపాలక సంస్థ నిర్ణయించింది. త్వరలోనే ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌ను కూడా రూ.5కే అందించేలా చర్యలు చేపడుతున్నారు. భోజన కేంద్రాల మెనూనూ తిరిగి డిజైన్ చేస్తున్నారు ౧ ప్రతి ప్లేట్‌లో 400 గ్రాముల అన్నం, 120 గ్రాముల సాంబార్, 100 గ్రాముల కూరగాయ కూర, 15 గ్రాముల పచ్చడి(పికిల్) చేర్చేలా ప్లాన్ చేస్తున్నారు. దీనికి తోడు ఉదయం పూట బ్రేక్ ఫాస్ట్ కూడా అందించనున్నారు. మొదటిగా ఉప్మా, ఇడ్లీ మాత్రమే బ్రేక్ ఫాస్ట్ గా అందిస్తారని తెలుస్తోంది. తర్వాత పూరి, బోండాం, దోశ వంటివి అందించే అవకాశం ఉందని కూడా తెలుస్తోంది.

## జీవో 49ను తాను మొదటి నుంచీ వ్యతిరేకిస్తున్నాం

- మొదటి పేజి తరువాయి

వివాదాస్పదంగా మారిన జీవో నంబర్ 49ను తాను వ్యతిరేకించిన విషయాన్ని మంత్రి సీతక్క గుర్తుచేశారు. "ఆదివాసీల హక్కులకు భంగం కలిగించే జీవో 49ను నేను వ్యతిరేకించాను. ఈ విషయంపై మా పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలతో సమావేశమై చర్చించాను. అడవిలో ఆదివాసుల జోలికి వెళ్లవద్దని, వారిని ఇబ్బంది పెట్టవద్దని నేను, మరో మంత్రి కొండా సురేఖ కలిసి అటవీశాఖ అధికారులకు చాలా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశాం" అని ఆమె వివరించారు. కొందరు రాజకీయ నాయకుల ప్రోద్బలంతో ఒకరిద్దరు అధికారులు మాత్రమే నిబంధనలు అతిక్రమిస్తున్నారని, మిగతా వారెవరూ ఆదివాసీలను ఇబ్బంది పెట్టడం లేదని ఆమె తెలిపారు. అంతకుముందు, మావోయిస్టులు మంత్రి సీతక్కకు ఒక లేఖ రాశారు. ఒకప్పుడు ఉద్యమంలో పనిచేసిన సీతక్క, ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కీలక మంత్రిగా ఉండి ఆదివాసీల హక్కులను గాలికొదిలేశారని ఆరోపించారు. రాష్ట్రంలో ఆదివాసీల హక్కుల ఉల్లంఘనకు ఆమెదే పూర్తి బాధ్యత అని లేఖలో పేర్కొన్నారు. ముఖ్యంగా, కుమురం భీమ్ జిల్లాలో 339 ఆదివాసీ గ్రామాలను ఖాళీ చేయించేందుకు ప్రభుత్వం జీవో 49ను తీసుకొచ్చిందని మండిపడ్డారు. కార్పొరేట్ శక్తులకు లబ్ధి చేకూర్చేందుకే ఈ జీవోను రూపొందించారని విమర్శించారు. ఈ జీవోను తక్షణమే రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ లేఖపై మంత్రి సీతక్క వెంటనే స్పందించి తన వైఖరిని స్పష్టం చేశారు.

## మాదాపూర్ సున్నం చెరువుపై విస్తుపోయే విషయాలు.. ప్రజలకు హైడ్రా హెచ్చరిక

- మొదటి పేజి తరువాయి

అధికంగా సీసం ఉన్నట్లు తేలడంతో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ఆ ప్రాంతంలోని భూగర్భ జలాలు సైతం ప్రమాదకర స్థాయిలో కలుషితమైనట్లు తేలింది. హైదరాబాద్ నగరంలోని ఆరు ప్రధాన చెరువుల పునరుద్ధరణకు 'హైడ్రా' నడుం బిగించింది. ఈ ప్రాజెక్టులో భాగంగా మొదటి దశలో సున్నం చెరువుపై దృష్టి సారించింది. కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) సహకారంతో చెరువులోని నీటి నమూనాలను సేకరించి, శాస్త్రీయంగా పరీక్షించింది. ఈ పరీక్షల్లో విస్తుపోయే వాస్తవాలు బయటపడ్డాయి. హైడ్రా నివేదిక ప్రకారం, సున్నం చెరువు నీరు తీవ్రంగా కలుషితమైంది. ముఖ్యంగా, మనుషుల ఆరోగ్యానికి అత్యంత హానికరమైన సీసం (లెడ్) పరిమితికి మించి 12 రెట్లు అధికంగా ఉన్నట్లు స్పష్టమైంది. ఈ నీటిని తాగవద్దని, కనీసం రోజువారీ అవసరాలకు కూడా వినియోగించవద్దని హైడ్రా ప్రజలకు హెచ్చరికలు జారీ చేసింది. చెరువు నీటి వాడకం వల్ల తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ నీటిలో సీసం 12 రెట్లు, కాడ్మియం రెండు నుంచి మూడు రెట్లు, నికెల్ రెండు రెట్లు అధికంగా ఉన్నట్లు తేలింది. సహజంగా నీటిని మరగబెట్టి తాగమంటారు. కానీ ఇక్కడి నీటిని మరగబెట్టి తాగినా ప్రయోజనం లేదని హైడ్రా హెచ్చరించింది. చెరువుల పునరుద్ధరణలో సున్నం చెరువుకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపింది.

## టూవీలర్లకు ఏబీఎస్ బ్రేక్స్.. త్వరలో పెరగనున్న బైక్స్ ధరలు: నోమురా

**హైదరాబాద్ పెన్ పవర్:**భారతదేశం రోడ్లపై ఎక్కువగా కనిపించేవి టూవీలర్లే. మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా ఉన్న దేశంలో ప్రధాన రవాణా సాధనంగా చాలా మంది బైక్స్, స్కూటర్లను వినియోగిస్తున్నారు. అయితే రోడ్డు ప్రమాదాల సమయంలో కూడా చాలా మంది ప్రాణాలను కోల్పోతున్నారు. అయితే వీటిని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇటీవల కొత్త నిబంధనలతో ముందుకొచ్చింది.

ఇటీవల కేంద్ర ప్రభుత్వం దేశంలో తయారవుతున్న అన్ని టూవీలర్లకు ఏబీఎస్ బ్రేక్ టెక్నాలజీని అందుబాటులోకి తీసుకురావాలని నిర్ధేశించింది. దీంతో 125 సీసీ కంటే తక్కువ మోడల్ బైక్స్ కూడా మరింత రక్షణను పొందనున్నాయి. అయితే ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం జనవరి 2026 నుంచి దేశంలో అమలులోకి రాబోతోంది. ఈ నిర్ణయం వల్ల రానున్న రోజుల్లో బైక్ ధరలు 3 నుంచి 5 శాతం వరకు పెరుగుతాయని నోమురా ఇండియా ఆటో రీసెర్చ్ అనలిస్ట్ కపిల్ సింగ్ వెల్లడించారు.

తక్కువ సీసీ బైక్స్ కి కూడా యాంటి లాక్ బ్రేకింగ్ సిస్టమ్ తప్పనిసరి చేయటంతో సింగిల్ చానల్ ఏబీఎస్ కోసం వాహనదారులు అదనంగా రూ.3వేల వరకు పెరిగిన ఖర్చులను చూస్తారని అన్నారు. అయితే మోడళ్ల ఆధారంగా ధరల్లో మార్పులు ఉంటాయని నోమురా భావిస్తోంది. ప్రస్తుతం భారత మార్కెట్లో అమ్ముడవుతున్న టూవీలర్లలో 85 శాతం 125సీసీ కంటే తక్కువ ఇంజిన్ సామర్థ్యం కలిగినవే కావటంతో చాలా మంది పెరిగిన ధరలను భరించాల్సి ఉంటుంది. భారత మార్కెట్లలో కస్టమర్లు ప్రైస్ సెన్సిటివ్ కావటంతో కంపెనీలు సైతం దీని ప్రభావం తగ్గించేందుకు ప్రయత్నించాల్సి ఉంటుంది.

## తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణలో పురపాలక ఎన్నికల నిర్వహణలో జరుగుతున్న జాప్యంపై రాష్ట్ర హైకోర్టు దృష్టి సారించింది. నిర్ణీత సమయంలో ఎన్నికలు ఎందుకు నిర్వహించడం లేదో స్పష్టం చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ నోటీసులు జారీ చేసింది. ఈ అంశంపై దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం, ప్రభుత్వ స్పందనను కోరింది.రాష్ట్రంలోని పలు మున్సిపాలిటీల పాలకవర్గాల పదవీకాలం ముగిసినా ఎన్నికలు నిర్వహించడంలో జాప్యం జరుగుతోందన్న ఆరోపణల నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. దీనిపై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం, ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రభుత్వ వైఖరిని ప్రశ్నించింది. సకాలంలో ఎన్నికలు జరపకపోవడానికి గల కారణాలను తమకు నివేదించాలని నోటీసులో స్పష్టంగా పేర్కొంది. తదుపరి విచారణను ఈ నెల 11వ తేదీకి వాయిదా వేసింది.

## భర్తలను భార్యలే హత్య చేస్తున్నారు: వీహెచ్ ఆవేదన

- మొదటి పేజి తరువాయి

పడి భర్తలను హత్య చేస్తున్న ఘటనలు పెరిగిపోవడంపై ఆయన ఆందోళన చెందారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. పూర్వకాలంలో భార్యలు... తమ భర్తలను కాపాడాలని దేవుళ్లను ప్రార్థించేవారని, కానీ నేటి పరిస్థితులు పూర్తిగా తారుమారయ్యాయని వీహెచ్ అన్నారు. "ప్రేమ ఉంటే పెళ్లి చేసుకోండి, అంతేకానీ వివాహేతర సంబంధాల కోసం తల్లిదండ్రులను, భర్తలను చంపకండి" అని ఆయన విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగరం నంబర్ వన్ స్థానంలో నిలవాలంటే ఇలాంటి చెడు సంప్రదాయాలకు, దురాచారాలకు ముగింపు పలకాలని ఆయన స్పష్టం చేశారు. కుటుంబ వ్యవస్థ పవిత్రతను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని వీహెచ్ గుర్తుచేశారు. భార్యాభర్తలు అన్యోన్యంగా జీవించాలని, పిల్లలు తమ తల్లిదండ్రులను ప్రేమగా చూసుకున్నప్పుడే కుటుంబం బాగుంటుందని హితవు పలికారు.

## విడుదలైన గంటలోనే 2లక్షల 89వేల కార్ బుక్కింగ్స్..

# టెస్లాకు పోటీగా జియోమీ ఈవీ

**హైదరాబాద్ పెన్ పవర్:**ప్రపంచ ఆటోమొబైల్ రంగం రోజురోజుకూ కొత్త పుంతలు తొక్కుతోంది. వినియోగదారుల అవసరాలు, అభిరుచులకు అనుగుణంగా కొత్త మోడళ్లను కంపెనీలు లాంచ్ చేస్తున్న వేళ వాటి బుక్కింగ్స్, కొనుగోళ్లు కూడా అంతే ఆదరణను చూస్తున్నాయి. చైనా సంస్థ జియోమీ తన సరికొత్త ఎస్‌యూవీ కారును మార్కెట్లోకి లాంచ్ చేసింది. ఈవీ కేటగిరీలో కంపెనీ విడుదల చేసిన కారు టెస్లా మోడల్ వై తో పోటీ పడుతోంది. వైయూ7 పేరుతో రిలీజ్ అయిన ఈ కారు ఆటో లవర్స్ నుంచి భారీ స్పందనను చూసింది. 35వేల 360 డాలర్ల రేటుతో మార్కెట్లోకి వచ్చిన ఈ కారు కేవలం గంటలోనే 2లక్షల 39వేల 800 బుక్కింగ్స్ నమోదయ్యాయి. దీంతో జియోమీ కార్పొరేషన్ కంపెనీ షేర్లు ఏకంగా 8 శాతం పెరుగుదలను చూశాయి. కార్ లాంచ్ సమయంలో జియోమీ వ్యవస్థాపకుడు లైజున్ టెస్లాపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో ఆయన ఎమ్ఐ ఉత్పత్తులను ఐఫోన్లతో పోల్చారు. ప్రస్తుతం తాము పెద్ద




పోటీదారుడితో తలపడుతున్నామని, అలాగే మిగిలిన సంస్థల నుంచీ గట్టి పోటీ కొనసాగుతోందని లై అన్నారు. అయితే జియోమీ వైయూ7 ముందస్తు బుక్కింగ్స్ నిపుణుల అంచనాలను మించి ఉండటంతో స్టాక్ మార్కెట్లలో స్టాక్ ధర భారీగా పెరిగిందని తేలింది. తన స్మార్ట్ ఫోన్లతో చైనాలో ఆపిల్ సంస్థతో పోటీపడుతున్న జియోమీ సంస్థ ప్రస్తుతం ఈవీ కార్ల రంగంలో ప్రపంచ దిగ్గజంగా ఉన్న టెస్లాతో పోటీకి నిలిచిందని లై అన్నారు. ఆయన సంస్థను చిప్ డిజైనింగ్ నుంచి ఏఐ గ్లాసెస్ వరకు అనేక రంగాల్లోకి విస్తరించారు. దీంతో ఐదేళ్లలోనే ప్రపంచ స్థాయిలో డివైజ్ లీడర్ అయ్యేందుకు 200 బిలియన్ యువాన్లను వెచ్చించారు. ప్రస్తుతం కారు సక్సెస్ కంపెనీ ఈవీ అమ్మకాలను

2025లో 209 శాతం పెంచొచ్చని బ్లూమ్ బెర్గ్ నివేదించింది. టైనాసో ఎస్ యూవీ మోడళ్లకు ఫుల్ డిమాండ్ ఉండటంతో కంపెనీ మంచి విజయాన్ని చూస్తోందని నిపుణులు చెబుతున్నారు.

# నాన్ వెజ్‌టేరియన్స్‌కు అద్దెకు ఇవ్వం.. ఇంటి యజమాని నిర్ణయంపై ఆన్‌లైన్‌లో చర్చ

**హైదరాబాద్ పెన్ పవర్:**మనదేశంలో ఇల్లు అద్దెకు దొరకడం పెద్దసవాల్..ముఖ్యంగా మెట్రోనగరాల్లో అయితే మరీదారుణం..ఇల్లు మంచిది దొరికితే అద్దె ఎక్కువ..అద్దె తక్కువుంటే వసతులు సరిగా ఉండవు. దీనికి తోడు ఓనర్ల రూల్స్?..ఇవన్నీ ఒకవైపు అయితే కులం, మతం, మ్యారేజ్? స్టేటస్, చివరికి తినే తిండి ఆధారంగా పక్షపాతం చూపిస్తున్నారనే రిపోర్టులు లేకపోలేదు. దీంతో టెనెంట్ ఎదుర్కొంటున్న ఇబ్బందులు అంతాఇంతా కాదు.. ఇంటర్నెట్ దృష్టిని ఆకర్షించిన ఇటీవలి ఓ సంఘటన ఈ సమస్యను హైలైట్ చేస్తుంది. చెన్నైకి చెందిన వ్యక్తికి ఇల్లు అద్దెకు ఇచ్చేందుకు యాజమాని పెట్టిన షరతు, మేసేజ్?చూసి ఆ వ్యక్తికి దిమ్మతిరిగింది. తనకు ఎదురైన అనుభవాన్ని నెటిజన్లతో షేర్? చేసుకున్నాడు.. వివరాల్లోకి వెళితే..

చెన్నైలో అద్దె ఇంటికోసం వేటలో ఉన్న ఓ వ్యక్తికి వింత,చేదు అనుభవం ఎదురైంది. ఇల్లు అద్దెకు కావాలని వెళ్లిన వ్యక్తి.. ఇంటి ఓనర్ తన వింత డిమాండ్ తో షాకిచ్చాడు. మేం శాఖహారులకు మాత్రమే అద్దెకు ఇస్తాం అని చెప్పడంతో ఆ వ్యక్తి ఆశ్చర్యపోయాడు. తనకు ఎదురైన అనుభవాన్ని %శ% ప్లాట్? ఫాం ద్వారా నెటిజన్లతో షేర్? చేసుకున్నాడు. ఇంటి ఓనర్?ఇచ్చిన మేసేజ్? స్క్రీన్ షాట్?అప్?లోడ్? చేశాడు. క్షమించండి సార్?.. శాఖాహార కుటుంబాలకు మాత్రమే అద్దెకు ఇస్తాం అని అందులో రాసి ఉంది. దీనికి చెన్నైలో అద్దెకు ప్లాట్? లు దొరకడం




మాంసాహారం తినడం హానికరం అని పోస్ట్? క్యాప్షన్ ఇచ్చాడు ఆ వ్యక్తి.

ఈ పోస్ట్ షేర్‌చేసిన వెంటనే అందరి దృష్టిని ఆకర్షించింది. సోషల్ మీడియా యూజర్లు రిప్లైలతో మేసేజ్ బాక్స్?నింపేశారు. ప్లాట్?అద్దెకు, తినే తిండికి ముడిపెట్టడంపై చాలామంది అసహనం వ్యక్తం చేశారు. మరికొందరు ఇంటి ఓనర్? నిర్ణయాన్ని సమర్ధించారు. కులం లేదా మతం ఆధారంగా కొందరు రెంటుకు ఇస్తారు.. బహుశా వేరే మతానికి అద్దెకు ఇవ్వకుండాఉండేందుకు ఇది పరోక్ష ప్రశ్న అయి ఉండొచ్చని నెటిజన్లు రాశారు. వారిలో ఓ నెటిజన్? స్పందిస్తూ.. కొందరు 'జైనులకు మాత్రమే' అంటారు.. మరికొందరు తెలుగువారికి మాత్రమే అని కూడా అంటారు.మరో నెటిజన్? స్పందిస్తూ.. ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వారి ఇండ్లగోడలు ఏమైనా శాఖాహారుల చేత నిర్మాణం చేశారా అని ప్రశ్నించారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజలు నాన్-వెజ్ తింటారు. తినాలనుకునే వారు చాలా ఆనందంగా తింటారు..వారు ఇంట్లో వండుకుంటారు ,వారిని ఎవరు ఆపుతున్నారు.. కానీ ఎవరూ ఎవరిపైనా నాన్-వెజ్ తినమని ఒత్తిడి చేయలేరు" అని ఇంకో నెటిజన్? రాశారు. కొంతమంది నెటిజన్లు ఇంటి ఓనర్? నిర్ణయాన్ని సమర్ధించారు. అతని ఆస్తి అతని ఇష్టం..అతను నకిలీల దౌర్జన్యంతో విసిగిపోయి ఉంటాడు. అని రాశాడు. శాఖాహార టెనెంట్? ను కోరుకోవడం కులతత్వం లాంటిది కాదు. బ్రాహ్మణ వాదం కాదు.. అది వ్యక్తిగత ప్రాధాన్యత అని సమర్ధించారు.

గతంలో బెంగళూరు సిటీలోనే ఇంటర్?లో 75 శాతం మార్కులు మాత్రమే సాధించినందుకు ఇంటి యజమాని అపార్ట్‌మెంట్ అద్దెకు ఇచ్చేందుకు నిరాకరించిన సంఘటన జరిగింది. ఇదొక్కటే కాదు.. ఇలాంటివి చాలా సంఘటనలు జరిగాయి. ఏది ఏమైనా హైదరాబాద్?, బెంగళూరు, ముంబై, ఢిల్లీ, చెన్నై లాంటి నగరాల్లో ఇల్లు అద్దెకు దొరకడం కత్తిమీద సామే..

# చైనా డబుల్ గేమ్.. భారత ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసేందుకు ట్రేడ్ కుట్రలు..



**హైదరాబాద్ పెన్ పవర్:**ప్రస్తుతం భారత్ ప్రపంచంలో నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగింది. ఈ క్రమంలో చైనాతో రక్షణ, వాణిజ్య పరంగా కూడా భారత్ మంచి సంబంధాలను కొనసాగించడానికి ప్రయత్నిస్తోంది. అయితే చైనా ప్రవర్తన మాత్రం భారత ఆర్థిక వ్యవస్థ వ-ృద్ధిని నెమ్మదింపజేసేది ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో చైనా భారతదేశానికి ఎగుమతులను కావాలని ఆలస్యం చేస్తూ వస్తోంది. టెక్నికల్ కారణాలతో పాటు ఎగుమతులకు పోర్టుల్లో ఆలస్యాలతో ఇబ్బంది పెట్టేందుకు ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో రేర్ ఎర్త్ మెటీరియల్స్, టన్నెల్ బోరింగ్, వ్యవసాయంలో అవసరమైన ఫెర్టిలైజర్స్, పరిశ్రమలకు అవసరమైన మెషినరీ వంటి అనేక వస్తువుల ఎగుమతులను అడ్డుకుంటోంది. ఇవి ఎలక్ట్రానిక్స్, ఈవీ, విండ్ టర్బైన్, రైల్వే వంటి కీలక రంగాలకు చాలా ముఖ్యమైనవిగా తెలుస్తోంది. టెక్ తయారీ కేంద్రంగా మారాలని భావిస్తున్న ఇండియా కలలను చిదిమేసేందుకు చైనా ఈ కుట్రలకు పాల్పడుతోందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భారత ప్రభుత్వం మేక్ ఇన్ ఇండియా కోసం ప్రోత్సాహకాలను ఇవ్వటంతో పెరుగుతున్న ఆసక్తిని అడ్డుకోవాలని చూస్తోంది చైనా. ప్రపంచ వ్యాప్తంగా ఆహార భద్రత కీలకంగా మారినవేళ వ్యవసాయ రంగానికి అవసరమైన ఫెర్టిలైజర్ ఉత్పత్తులను అడ్డుకుంటోంది. కొన్ని చైనా సంస్థలు భారత కంపెనీలతో వ్యాపారం చేసేందుకు కూడా నిరాకరిస్తున్నాయంటే అక్కడి ప్రభుత్వం ఏ స్థాయిలో కుట్రలు చేస్తుందో అర్థమౌతోంది.వాస్తవానికి గల్వాన్ ఘర్షణ తర్వాత భారత ఆర్థిక వ్యవస్థలో చైనా ప్రమేయాన్ని మోదీ సర్కార్ తగ్గిస్తూ వస్తోంది. ఈ క్రమంలో చైనా కంపెనీలు ఇండియాలో పెట్టుబడులు పెట్టడాన్ని కఠినంగా వ్యవహరించటంతో పాటు చైనా యాప్స్ భారీగా తొలగింపు వంటి చర్యలు చేపట్టింది. అయితే ప్రస్తుతం ఇండియా వేగంగా అభివృద్ధి చెందుతున్న వేళ ఇక్కడ గ్రోత్ అడ్డుకునేందుకు చైనా ఈ తరహా కుట్రలకు తెరలేపిందని నిపుణులు చెబుతున్నారు. పైకి భారతదేశంతో స్నేహంగా మెలుగుతూ వెనుక నుంచి ఆర్థిక వ్యవస్థను కూల్చేసేందుకు కుయుక్తులు పన్నుతోందని వారు హెచ్చరిస్తున్నారు.

ఇలాంటి సమయంలో భారత్ చైనాకు ప్రత్యామ్నాయంగా కీలక వస్తువులు, మెషినరీ సోర్సింగ్ కోసం రష్యా, ఆస్ట్రేలియా, జపాన్, అమెరికా వంటి దేశాల నుంచి వస్తువులను దిగుమతి చేసుకుంటోంది. అయితే ఇక్కడ చైనా వస్తువులు నాణ్యత పరంగా తక్కువగా ఉండటంతో ఇతర దేశాల నుంచి దిగుమతులు ఆలస్యం కావటం కీలక ప్రాజెక్టులను దెబ్బతీస్తోంది. చైనాతో భారత్ సరిహద్దు వివాదాలను పరిష్కరించుకునేందుకు ప్రయత్నిస్తుండగా చైనా మాత్రం వాణిజ్యాన్ని ఆయుధంగా మార్చుకుని భారత్ పై ఒత్తిడిని పెంచాలని చూస్తోంది.

# హైదరాబాద్ లో ఒక్కసారిగా వెదర్ చేంజ్.. కూకట్ పల్లి, నిజాంపేట్ ఏరియాల్లో వర్షం..






**హైదరాబాద్ పెన్ పవర్:**శుక్రవారం ( జూన్ 27 ) హైదరాబాద్ లో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది.. అప్పటిదాకా వేడిగా ఉన్న వాతావరణం ఒక్కసారిగా చల్లబడి వర్షం కురిసింది. హైదరాబాద్ లోని కూకట్ పల్లి, కేపీహెచ్బీ, వివేకానంద నగర్, సుమిత్ర నగర్, నిజాంపేట్, ప్రగతి నగర్, ప్రగతి నగర్ పరిసర ప్రాంతాల్లో ఒక్కసారిగా వర్షం కురిసింది. దీంతో గత మూడురోజులుగా పెరిగిన ఎండ తీవ్రతతో అల్లాడిన జనం కాస్త రిలాక్స్ అయ్యారు. ఒక్కసారిగా కురిసిన వర్షానికి పలు చోట్ల రోడ్లు జలమయమవ్వడంతో ట్రాఫిక్ జామ్ అయ్యింది.

సాయంత్రం సమయం కావడంతో స్కూళ్ళు, కాలేజీల నుంచి ఇళ్లకు బయలుదేరిన స్టూడెంట్స్, ఆఫీసుల నుంచి ఇళ్లకు వెళ్లే ఉద్యోగులు అకస్మాత్తుగా కురిసిన వర్షానికి ఇబ్బంది పడ్డారు. గురువారం ( జూన్ 26 ) బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా మూడురోజుల పాటు వర్షాలు కురుస్తాయని తెలిపింది వాతావరణ శాఖ.వాయువ్య బంగాళాఖాతంలో ఉత్తర ఒడిశా,పశ్చిమ బెంగాల్ తీరంలో సముద్ర మట్టానికి 7.6 కిలోమీటర్ల మధ్య ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో తెలంగాణ వ్యాప్తంగా పలు జిల్లాల్లో మూడు రోజులపాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది వాతావరణ శాఖ. గంటకు 30 నుండి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. శుక్రవారం ( జూన్ 27 ) ఆదిలాబాద్, కొమరంభీం, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, ద

జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్,

వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది వాతావరణ శాఖ.

# వర్చువల్ విచారణలో షాకింగ్ ఘటన.. టాయిలెట్ సీటుపై నుంచే హాజరైన వ్యక్తి..




**హైదరాబాద్ పెన్ పవర్:**కోర్టులు అన్నా..న్యాయవ్యవస్థ అన్నా మన దేశంలో ప్రత్యేక స్థానం, గౌరవం ఉంది. గుజరాత్ హైకోర్టు విచారణకు ఓ వ్యక్తి వాష్‌రూమ్ నుండి హాజరైన సంఘటన నెటిజన్లను ఎంతగానో ఆశ్చర్యపరిచింది. కోర్టు విచారణలు ఆన్‌లైన్‌లో జరుగుతున్న సమయంలో లాయర్లు, వాదులు, ప్రతివాదులు ఎక్కడి నుంచైనా హాజరయ్యే అవకాశం ఉంది. అయితే ఈ స్వేచ్ఛను ఉపయోగించుకుని ఓ వ్యక్తి ఏకంగా వాష్‌రూమ్ నుంచే విచారణకు హాజరవడం అందరినీ విస్మయపరిచింది.

గుజరాత్ హైకోర్టు వర్చువల్ ప్రొసీడింగ్స్‌కు ఒక వ్యక్తి టాయిలెట్‌పై కూర్చుని హాజరైనట్లు చూపించే వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సంఘటన జూన్ 20న జస్టిస్ నిర్జార్ ఎస్ దేశాయ్ ధర్మాసనం ముందు జరిగింది. ఈ వీడియోలో మొదట సమద్ బ్యాటరీగా లాగిన్ అయిన వ్యక్తి మెడలో బ్లూటూత్ ఇయర్‌ఫోన్ ధరించి ఉన్న క్లోజప్ లో కనిపించాడు. తరువాత అతను తన ఫోన్‌ను దూరంగా ఉంచాడు. ఇది అతను టాయిలెట్‌పై కూర్చున్నట్లు చూపిస్తుంది. వీడియోలో అతను తనను తాను శుభ్రం చేసుకుని, వాష్‌రూమ్ నుంచి బయటకు వస్తున్నట్లు దృశ్యాలు కనిపిస్తున్నాయి. ఆ తర్వాత అతను కొంత సమయం పాటు స్క్రీన్‌కు దూరంగా ఉండి మళ్ళీ ఒక గదిలో కనిపించాడు. కోర్టు రికార్డుల ప్రకారం..ఆ వ్యక్తి ప్రాథమిక సమాచార నివేదిక (FIR)ను రద్దు చేయాలని కోరుతూ వేసిన కేసులో ప్రతివాదిగా హాజరవుతున్నాడు. అతను క్రిమినల్ కేసులో ఫిర్యాదుదారుడు, పార్టీల మధ్య సామరస్యపూర్వక పరిష్కారం తర్వాత హైకోర్టు FIRను రద్దు చేసింది.

ఆన్‌లైన్ కోర్టు కార్యకలాపాల సమయంలో

అనుచితంగా ప్రవర్తించడం ఇదే మొదటిసారి కాదు. వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా హాజరైనప్పుడు సిగరెట్ తాగుతూ దొరికిన ఓ న్యాయవాదికి గుజరాత్ హైకోర్టు ఏప్రిల్‌లో రూ.50వేల జరిమానా విధించింది .

మరోవైపు 2025 మార్చిలో ఢిల్లీ కోర్టు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తన కేసులో హాజరైనప్పుడు సిగరెట్ తాగుతున్న ఓ న్యాయవాదికి సమన్లు జారీ చేసింది.

# తెలుగు ప్రజలకు దేవుడు పంపిన వరదానం చంద్రబాబు: బాబా రాందేవ్..

**హైదరాబాద్ పెన్ పవర్:**శుక్రవారం ( జూన్ 27 ) విజయవాడలో జరిగిన టూరిజం కాంక్లేవ్ టెక్ %ూ×% 2.0లో సీఎం చంద్రబాబుతో కలిసి పాల్గొన్నారు ప్రముఖ యోగ గురు బాబా రాందేవ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఏపీలో అత్యంత ఆకర్షణీయమైన పర్యాటక పాలసీ ఉందని అన్నారు. క్రియేటివిటీ, ప్రొడక్టివిటీ, ప్రొఫెషనలిజం, ఎఫిషియన్సీ లాంటి అంశాలకు కేరాఫ్ అడ్రస్ సీఎం చంద్రబాబు అని కొనియాడారు. ఆయనంత సద్గుణ సంపన్నమైన దార్శనికమైన నాయకుడు దేశంలో ఎవరు లేరని అన్నారు బాబా రాందేవ్. తెలుగు ప్రజలకు దేవుడు పంపించిన వరదానం చంద్రబాబు నాయుడని అన్నారు.

చంద్రబాబు చేసేంత విజన్ మరెవరూ చేయటం లేదని కచ్చితంగా చెప్పగలనని అన్నారు.యోగా ఆయుర్వేద, నేచురోపతి లాంటి అంశాలు పర్యాటక ప్రాంతాల్లో అవసరమని అన్నారు. హార్సిలీ హిల్స్, అరకు, విశాఖ, రాజమహేంద్రమరం, పిచ్చుకలంక, సూర్యలంక లాంటి మంచి ప్రాంతాలు ఏపీలో ఉన్నాయని.. పారిస్, స్విట్జర్లాండ్, టర్కీ లాంటి దేశాలకు పర్యాటకం కోసం వెళ్తున్నాం కానీ మనదేశంలోనే మరిన్ని అందాలున్నాయని అన్నారు బాబా రాందేవ్. ప్రత్యేకించి



ఆంధ్రప్రదేశ్ లో అంతకంటే సుందరమైన ప్రాంతాలు ఉన్నాయని అన్నారు.వీటిని అభివృద్ధి చేయడానికి సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని.. నదీ తీరం, సముద్ర తీరాలు, సుందరమైన ప్రకృతి వనరులు చాలా ఉన్నాయని అన్నారు.దిండి లాంటి ప్రాంతాల్లో వెడ్డింగ్ క్రూయిజ్, బోట్ లాంటి ప్రాజెక్టు చేపడతామని.. వెడ్డింగ్ డెస్టినేషన్ గా ఈ ప్రాంతాన్ని మార్చాలని ఆసక్తి చూపిస్తున్నామని అన్నారు బాబా రాందేవ్.భారతీయ సంప్రదాయ పరంగా వివాహాలు జరిపించేలా డెస్టినేషన్ వెడ్డింగ్ ప్రాజెక్టు ఉంటుందని అన్నారు.

ఏపీలో పతంజలి సంస్థ వెల్ నెస్ సెంటర్లు ఏర్పాటు చేయాలని భావిస్తోందని అన్నారు. సీఎం చంద్రబాబు ఈ వయస్సులోనూ ఎంతో చలాకీగా నిర్ణయాలు, పాలన చేస్తున్నారని.. చంద్రబాబు తన బయోలాజికల్ వయస్సును రివర్స్ చేసేశారని అన్నారు.హార్సిలీ హిల్స్ ను ప్రపంచ ఐకానిక్ వెల్ నెస్ సెంటర్ గా మారుస్తామని.. ఏపీ పర్యాటక రంగానికి బ్రాండ్ అంబాసిడర్ గా వ్యవహరించడానికి నేను సిద్ధంగా ఉన్నానని అన్నారు బాబా రాందేవ్.ఉత్తర భారత్ వాసులకు ఏపీలో ఉన్న పర్యాటక ప్రాంతాలు చాలా తెలియవని..వాటి గురించి పరిచయం చేయాలని నేను భావిస్తున్నానని అన్నారు. ఏపీని ప్రపంచ పర్యాటక మ్యాప్ లో నెంబర్ వన్ గా

మార్చాలని.. దేశంలోని చాలా వైవిధ్యమైన ప్రాంతాలు ఉన్నాయిని అన్నారు. హార్సిలీ హిల్స్ లో ఉంటే.. హిమాలయాల్లో ఉన్నట్టుగా చల్లని వాతావరణంతో ఉందని అన్నారు బాబా రాందేవ్. అన్ని రకాల వాతావరణం ఏపీలో ఉందని.. ఏపీలో పర్యాటకాన్ని అభివృద్ధి చేసేందుకు సీఎం చంద్రబాబు ప్రత్యేక విజన్ అమలు చేస్తున్నారని అన్నారు.హరిద్వార్ నుంచి తెచ్చిన పవిత్ర గంగాజలాన్ని సీఎం చంద్రబాబుకు సమర్పించారు బాబా రాందేవ్.

## యోగాకు మార్కెటింగ్ చాలా వీక్ గా ఉంది..
## అందుకే నేను ముందుకు తీసుకెళ్తున్నా



**హైదరాబాద్ పెన్ పవర్:**శుక్రవారం ( జూన్ 27 ) విజయవాడలో టూరిజం కాంక్లేవ్ టెక్ ఏఐ 2.0లో పాల్గొన్నారు సీఎం చంద్రబాబు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు సీఎం చంద్రబాబు. బాబా రాందేవ్ ను 30 సంవత్సరాలకు ముందు కలిశానని.. ఉమ్మడి రాష్ట్రంలో ఉండగా యోగా టీచ్ చేసేవారని అన్నారు. ఆయన ఎక్కడికి వెళితే అక్కడ వేలాది మంది యోగా కోసం వస్తారని అన్నారు చంద్రబాబు. బాబా రాందేవ్ యోగాను ఓ మాస్ మూమెంట్ గా తీసుకొచ్చారని అన్నారు.యోగాకు మార్కెటింగ్ చాలా వీక్ గా ఉందని.. అందుకే యోగాను ముందుకు తీసుకువెళుతున్నానని అన్నారు చంద్రబాబు.

ఈ మధ్యనే విశాఖలో యోగాంధ్ర ను నిర్వహించామని.. ప్రధాని నరేంద్రమోడీ యోగా డేను గ్లోబల్ డే గా నిర్వహించేలా ఐక్యరాజ్య సమితి ప్రకటించేలా చేశారని అన్నారు. విశాఖలో అయిదు లక్షల మందితో యోగా డేను నిర్వహించే ప్రయత్నం చేశామని.. అనేక రికార్డులు సాధించామని అన్నారు చంద్రబాబు. ఏపి ఫ్యూచర్ డెస్టినేషన్ ఫర్ వెల్ నెస్ అండ్ హ్యాపీనెస్ అని బాబాకు హామీ ఇస్తున్నానని అన్నారు. తాము కూడ బాబా సర్వీసులు తీసుకుంటామని.. ఆయన చాలా మంచి మార్కెటింగ్ మేనేజర్ అనేది అందరికి తెలుసని అన్నారు చంద్రబాబు. తాను, రాందేవ్ బాబా కామన్ కాజ్ కోసం పనిచేస్తున్నామని.. తాను రాష్ట్రానికి సేవచేస్తుంటే.. స్పిరిచ్చువల్ లీడర్ గా ఆయన కూడా దేశానికి సేవ చేస్తున్నారని అన్నారు చంద్రబాబు. బాబా రాందేవ్ జి టూరిజంకు అడ్వయిజర్ గా ఉండాలని కోరుతున్నానని.. ఎందరో సెలబ్రిటీలు ఉన్నా రాందేవ్ భాబా కూడా గోప్ప సెలబ్రిటీనే అని అన్నారు చంద్రబాబు.

## హైదరాబాద్లో ఫేక్ హైడ్రా అధికారులు..
# నార్సింగిలో ఇద్దరు అరెస్ట్



హైదరాబాద్?లో చెరువులు ఆక్రమణ, అక్రమ నిర్మాణాలపై హైడ్రా ఉక్కు పాదం మోపుతున్న విషయం తెలిసిందే. హైడ్రా ఏర్పాటైనప్పటినుంచి నగర వ్యాప్తంగా అనేక అక్రమ కట్టడాలను కూల్చివేసింది. చెరువుల ఆక్రమణల నిర్మూలనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేసింది..అయితే కొందరు హైడ్రా పేరుతో మోసాలు, బెదిరింపులకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. తాజాగా నార్సింగిలో హైడ్రా పేరుతో కొందరు వ్యక్తులు బెదిరింపులకు పాల్పడ్డారు. వివరాల్లోకి వెళితే..

హైదరాబాద్? విపత్తు నిర్వహణ, ఆస్తి రక్షణ సంస అధికారులమని చెప్పి బెదిరింపులకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను నార్సింగి పోలీసులు అరెస్ట్ చేశారు. జూన్? 23న మధ్యాహ్నం 3.20గంటలకు గండిపేట మండలం నెక్నాంపూర్ లోని అల్కాపూర్ టౌన్ షిప్పరిధిలోని ఓ ఇంటి ఓనర్ ని హైడ్రా అధికారులమని ఇద్దరు వ్యక్తులు బెదిరించారు. ఇద్దరు నిందితులు బ్లాక్ కలర్ వాహనంలో ఆ ఇంటికి వచ్చి ప్రశ్నించడం, ఇంటి ప్రాంగణాన్ని తనిఖీ చేశారు. ఇద్దరు వ్యక్తులను ఇంటి సహాయకుడు అడ్డుకోగా హైడ్రా అధికారులుగా చెప్పుకొని ఇంటిని కూల్చివేస్తామని బెదిరించారు. ఇంటి యజమానితో మాట్లాడమని చెప్పిన వినకుండా బెదిరింపులకు పాల్పడినట్లు ఇంటిసహాయకుడు గుంతకల్ మల్లికార్జున్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. నిందితులను అల్కాపూర్ టౌన్షిప్కు చెందిన కారు డ్రైవర్, కరీంనగర్ జిల్లా నివాసి మిరియాల వేదాంతం (22) ,మణికొండలోని పుప్పాలగూడలోని ఎస్టీమ్ రెసిడెన్సీలో నివసిస్తున్న రిటైర్డ్ ఆర్టీసీ సిబ్బంది యెలిశెట్టి శోభన్ బాబుగా గుర్తించారు. వీరిపై నార్సింగి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి ఇద్దరు నిందితులు అదుపులో తీసుకున్నారు.

ఈ ఘటనపై స్పందించిన హైడ్రా గురువారం ఓ ప్రకటన విడుదల చేసింది. హైడ్రాపేరులో ఏవైనా బెదిరింపులు, మోసాలకు పాల్పడితే అడ్డుకోవాలని హెచ్చరించింది. అటువంటి సంఘటనలను వెంటనే పోలీసులకు నివేదించాలని లేదా నేరుగా HYDRAAకి రిపోర్డు చేయాలని ప్రజలకు పిలుపునిచ్చింది.అటువంటి అధికారిక దర్యాప్తులన్నీ సిబ్బంది ఉద్దేశం బహిర్గతం చేస్తూ బహిరంగంగా నిర్వహించబడుతున్నాయని ఏజెన్సీ వివరించింది. HYDRAA పేరును దుర్వినియోగం చేస్తున్నట్లు తేలితే ఏ ఉద్యోగి అయినా క్రమశిక్షణా చర్యలు తప్పవని చెప్పింది. ఇలాంటి సందర్భాల్లో 8712406899 కు వాట్సాప్ ద్వారా నివేదించాలని ,వీలైతే సంబంధిత వ్యక్తి ఫోటోలను జతచేయాలని ప్రజలకు సూచించింది.

# బీహార్ లో అడుగుపెట్టాలంటే రేవంత్ సారీ చెప్పాల్సిందే : ప్రశాంత్ కిషోర్ డిమాండ్

**హైదరాబాద్ పెన్ పవర్:**బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికల సమీకరణలు వేడెక్కుతున్నాయి. ఈ నేపథ్యంలో జన్ సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్ రాజకీయంగా దూకుడు పెంచారు. అధికార నితీష్ కుమార్, కాంగ్రెస్‌లను లక్ష్యంగా చేసుకుని తీవ్ర విమర్శలు, ఆరోపణలు చేశారు. తాజాగా లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి ప్రశాంత్ కిశోర్ సవాల్ విసిరారు. బీహార్ పట్ల రాహుల్‌కు ఉన్న నిబద్ధతను ప్రశాంత్ కిశోర్ ప్రశ్నించారు. జన్ సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్ తాజాగా ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ.. "బీహార్‌లో అట్టడుగు వర్గాలతో మంచి సంబంధాలు ఉన్నాయని రాహుల్ గాంధీ చెప్పుకుంటున్నారు. బీహార్‌లోని ఏదైనా గ్రామంలో ఒక్క రాత్రి రాహుల్ ఉండాలని నేను సవాల్ చేస్తున్నాను. రాహుల్ రాష్ట్రానికి వస్తున్నారు.. పోతున్నారు. కానీ, ఎలాంటి యాత్రలు చేపట్టడం లేదు. రాహుల్ ఏదైనా ఒక గ్రామంలో ఒక్కరోజు ఉండగలిగితే.. ఆయన వ్యాఖ్యలను నేను అంగీకరిస్తాను. మీరు ఢిల్లీలో కూర్చుని.. బీహారీలను చూసి నవ్వండి. మాకు ఉపన్యాసాలు ఇవ్వడానికి మాత్రం ఇక్కడి రండి" అని ఘాటు విమర్శలు చేశారు.

ఇదే సమయంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కూడా ప్రశాంత్ కిశోర్ టార్గెట్ చేసి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రశాంత్ కిశోర్ మాట్లాడుతూ.. "తెలంగాణలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. ఆయనకు ఆర్ఎస్ఎస్, బీజేపీ, టీడీపీతో సంబంధాలున్నాయి. చివరకు కాంగ్రెస్ లో చేరి ముఖ్యమంత్రి కాగలిగారు. సీఎం అయిన తర్వాత ఆయన బీహారీలపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. శ్రమ చేయడం బీహారీల డీఎన్ఏలోనే ఉంది. బీహారీలు అంతా లేబర్స్.. బీహారీలు శ్రమ చేయడం కోసమే పుట్టారు అంటూ ఆయన మాట్లాడారు. ఆయన ఎందుకు అలా అన్నారు? బీహారీ ప్రజల గురించి చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాను.




బీహారీ ప్రజల పట్ల సంవత్సరాల తరబడి నిర్లక్ష్యం, అగౌరవం ఉంది." అని మండిపడ్డారు.

ప్రశాంత్ కిశోర్ ఇచ్చిన వివరణ ప్రకారం, గతంలో కేసీఆర్ తన ప్రభుత్వంలో కొన్ని కీలక హోదాల్లో బీహారీ అధికారులను నియమించుకున్నారు. ఆ దిశగా విమర్శలు చేస్తూ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ప్రశాంత్ కిషోర్ లేవనెత్తి కాంగ్రెస్ ను ఇరుకునపెట్టారు. "1989లో అప్పటి ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ బీహార్‌ను అభివృద్ధి కేంద్రంగా మారుస్తానని చెప్పారు. ఆ డబ్బు ఎక్కడికి పోయింది? ఆ తర్వాత కాంగ్రెస్ అధికారంలో ఉంది. కాబట్టి మీరు బీహార్‌కి ఏం చేశారో మాకు చెప్పండి?" అని ప్రశ్నించారు. "సిక్కులకు జరిగిన అన్యాయానికి కాంగ్రెస్ క్షమాపణ చెబితే.. రాహుల్ గాంధీ బీహార్‌లో ప్రచారం చేసే ముందు బీహారీలకు కూడా క్షమాపణ చెప్పాలి. బీహారీలు శ్రమ కోసమే పుట్టినట్లయితే, మీరు ఇక్కడికి ఎందుకు వస్తున్నారు? తెలంగాణలో ప్రచారం చేసి అక్కడ మీ ఓట్లు పొందండి. బీహార్‌లో కాంగ్రెస్ కు ఉనికి లేదు. రాహుల్ గాంధీకి నిజంగా రాజకీయ బలం ఉంటే, ఆయన బీహార్‌లో ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేయాలి. లాలూ పార్టీతో పొత్తు లేకుండా బరిలో దిగాలి" అని సవాల్ విసిరారు.

# వైసీపీలోకి దేవినేని ఉమా? నిజమేనా?




**హైదరాబాద్ పెన్ పవర్:**టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు వైసీపీలో చేరనున్నారా? కొద్దిరోజులుగా సోషల్ మీడియాలో జరుగుతున్న ఈ ప్రచారంపై శుక్రవారం తన ఎక్స్ ఖాతాలో స్పందించారు మాజీ మంత్రి. గత ఎన్నికల్లో పోటీకి చాన్స్ దక్కక, ఏడాదిగా నామినేటెడ్ పోస్టు కోసం ఎదురుచూస్తున్న ఈ టీడీపీ నేత.. త్వరలో పార్టీ మారనున్నారని, వైసీపీలో చేరిపోతున్నారని సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబుకు అత్యంత సన్నిహితుడైన దేవినేని పార్టీ మార్పు నిజమేనా? అన్న చర్చ హోరెత్తిపోయింది. అయితే ఈ ప్రచారంపై శుక్రవారం స్పందించారు దేవినేని ఉమా.ఏడాదిగా తిరుగులేని అధికారం చలాయిస్తున్న టీడీపీ కూటమిలో పలువురు సీనియర్లు నామినేటెడ్ పోస్టుల కోసం ఎదురుచూస్తున్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లాకు చెందిన దేవినేని ఉమా గతంలో నందిగామ, మైలవరం నియోజకవర్గాల నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించారు. నందిగామ ఎస్సీ రిజర్వుడు కావడం, మైలవరం నుంచి గత ఎన్నికల్లో పోటీ చేయాలని భావించినా, ఆఖరి నిమిషంలో వైసీపీ నుంచి వచ్చిన వసంత కృష్ణప్రసాద్ కు టికెట్ కేటాయించడంతో ఉమా పోటీకి దూరంగా ఉండిపోయారు.అయితే ఎన్నికల అనంతరం పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని చంద్రబాబు హామీ ఇవ్వడంతోనే ఆయన అప్పట్లో వెనక్కి తగ్గారని అంటున్నారు. 2014-19 మధ్య రాష్ట్ర నీటిపారుదల మంత్రిగా పనిచేసిన దేవినేని ఉమా కృష్ణా , గుంటూరు జిల్లాల్లో పార్టీకి వెన్నెముకగా పనిచేశారు. గత ప్రభుత్వంలో వెన్నుచూపని పోరాటం చేసిన ఉమాకు అధికారంలోకి రాగానే పదవి గ్యారెంటీ అన్న ధీమా వ్యక్తమైంది. అయితే రకరకాల సమీకరణాలతో ఉమాకు నామినేటెడ్ పోస్టు కేటాయించడం వాయిదా పడుతూనే ఉంది. తొలుత ఆర్టీసీ చైర్మన్ పదవి ఇస్తారని ప్రచారం జరిగితే.. ఆ పదవిని కృష్ణా జిల్లాకే చెందిన సీనియర్ నేత కొనకళ్ల నారాయణకు అప్పగించడంతో ఉమా పేరు వెనక్కి వెళ్లిపోయింది. ఇక రాజ్యసభ, ఎమ్మెల్సీ పదవులకు ఆయన పేరు పరిశీలిస్తున్నారే తప్ప, ఖరారు చేయడం లేదు. ఈ పరిస్థితుల్లో ఉమా టీడీపీని వీడిపోతున్నారని పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. దేవినేని కుటుంబానికి టీడీపీతో నాలుగు దశాబ్దాల అనుబంధం ఉంది. ఆ బంధాన్ని ఆయన తెంచుకోవాలని నిర్ణయించారన్న ఊహాగానాలు వినిపించడంతో టీడీపీ కార్యకర్తలు ఆందోళన చెందారు. ఈ ప్రచారాన్ని ఉమా దృష్టికి తీసుకువెళ్లగా ఆయన కూడా సోషల్ మీడియా వేదికగానే స్పందించారు.తాను పార్టీ మారతానంటూ జరుగుతున్న ప్రచారాన్ని ఖండించిన మాజీ మంత్రి ఉమా.. ఆ ప్రచారం ప్రతిపక్షం వైసీపీ కుట్రగా అనుమానించారు. దీంతో ప్రతిపక్ష నేత జగన్ ను ట్యాగ్ చేస్తూ "ప్రజలు 11 సీట్లతో బుద్ధి చెప్పినా ఫేక్ ప్రచారాలు మానలేదు. నీ పార్టీ ఉనికి కాపాడుకోవడం కోసం ఇంతలా దిగజారాలా?" అంటూ ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వ ఏడాది సుపరిపాలన చూసి జగన్ వెన్నులో వణుకు పుడుతోందని ఆరోపించారు. ఇటువంటి తప్పుడు పనులు మానకపోతే 2029లోనూ వైసీపీ సింగిల్ సీటు గెలుచుకోవడం కూడా కష్టమేనంటూ హెచ్చరించారు. కాగా, మాజీ మంత్రి ఉమా కౌంటర్ తో ఆయన పార్టీ మారుతున్నారంటూ జరుగుతున్న ప్రచారం ఉత్తిదే అన్నట్లు తేలిపోయింది.

### అంతరిక్షంలో రోజువారీ వ్యోమగామి

# తిండి ఖర్చు తెలిస్తే అవాక్కే




**హైదరాబాద్ పెన్ పవర్:**అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి తొలిసారి భారత వ్యోమగామి శుభాంశు శుక్లా వెళ్లటం తెలిసిందే. ఈ సందర్భంగా అంతరిక్ష కేంద్రానికి సంబంధించిన అంశాలతో పాటు.. కొత్త ప్రశ్నలు మదిలో మెదిలే పరిస్థితి. ప్రతి మనిషి జీవనానికి అవసరమైన వాటిలో అత్యంత ముఖ్యమైనది ఆహారం. మరి.. ఈ ఫుడ్ విషయానికి వస్తే.. ఒక వ్యోమగామికి రోజుకు అయ్యే తిండి ఖర్చు ఎంత? అన్నది ప్రశ్న.దీనికి సమాధానం వెతికితే.. కలలో కూడా ఊహించనంత ఎక్కువ మొత్తం ఖర్చు అవుతుంది తెలుసా? సమాధానం తెలుసుకోవటానికి ముందు.. రోజుకు అయ్యే తిండి ఖర్చును మీకు మీరుగా లెక్కవేసుకోండి. మీరు అనుకున్న మొత్తానికి.. అక్కడయ్యే ఖర్చుకు నక్కకు.. నాగలోకానికి ఉన్నంత తేడా ఉంటుందని చెప్పాలి. అంతరిక్షంలోకి ఆహారాన్ని పంపటం అత్యంత ఖరీదైన వ్యవహారంగా చెప్పాలి.భూమి నుంచి అంతరిక్షానికి ఆహారాన్ని పంపాలంటే ప్రతి కేజీకి అయ్యే ఖర్చు ఎంతో తెలుసా? అక్షరాల 40 వేల డాలర్లు. మన రూపాయిల్లో చెప్పాలంటే.. దగ్గర దగ్గర రూ.33.6 లక్షలు. ఒక వ్యోమగామి రోజుకు తీసుకోవాల్సిన ఆహారం 1800 గ్రాములు. అంటే.. 1.8 కేజీలు. ఈ మొత్తానికి అయ్యే ఖర్చును మన రూపాయిల్లో చూస్తే ఎంతో తెలుసా? జస్ట్ రూ.60 లక్షల 48వేలు. అంటే..మన శుభాంశు శుక్లా అంతరిక్షంలో ఉండే 15 రోజులకు అయ్యే ఫుడ్ బిల్లు రూ.9.07 కోట్లు.

ఈ కారణంగానే అంతరిక్షంలో ఆహారాన్ని స్వయంగా ఉత్పత్తి చేసేలా ప్రయోగాలు చేస్తున్నారు. అంతరిక్ష కేంద్రానికి ఆహారాన్ని పంపటం.. తినటం చాలా సవాలుతో కూడుకున్న పనులు. అందుకే.. ఈ సమస్యలకు పరిష్కారంగా భారతీయ ఆహార విధానంలో భాగమైన ధాన్యం గింజలు..మొలకలు పరిష్కారం చూపుతాయని భావిస్తున్నారు. భవిష్యత్తులో ధాన్యం గింజల్ని అంతరిక్షంలోనే పండించేలా పరిశోధనలు చేస్తున్నారు.

# సీఎం కాన్వాయ్ వాహనాల్లో నీళ్లు కలిపిన డీజిల్... నడిరోడ్డుపై షాకింగ్ ఘటన!



**హైదరాబాద్ పెన్ పవర్:**రాష్ట్ర ముఖ్యమంత్రి కాన్వాయ్ రయ్ రయ్ మంటూ దూసుకెళ్తుంది. ఈ సమయంలో ఉన్నట్టుండి కాన్వాయ్ లోని 19 కార్లు ఒక్కసారిగా ఆగిపోయాయి. ఇలా అన్ని కార్లూ ఒకేసారి ఆగిపోవడంతో గందరగోళం తలెత్తింది. ఈ సమయంలో... అనుమానం వచ్చిన సిబ్బంది ఆ వాహనాల డీజిల్ ట్యాంక్ లను ఓపెన్ చేసి చూడగా.. అక్కడున్న విషయం చూసి ఒక్కసారిగా షాకయ్యారు. అవును... రాష్ట్ర ముఖ్యమంత్రి కాన్వాయ్ లోని 19 కార్లు ఒకేసారి ఆగిపోయిన ఘటన తాజాగా తెరపైకి వచ్చింది. అదంతా ఒకెత్తు అయితే.. అసలు ఆ కార్లు ఉన్నపలంగా ఒకేసారి ఆగిపోవడానికి గల కారణం షాకింగ్ గా మారింది. ఇందులో భాగంగా... ఆ వాహనాల డీజిల్ ట్యాంక్ లను తెరిచి చూడగా.. అందులో నీళ్లు ఉండటంతో వారంతా ఒక్కసారిగా షాక్ అయ్యారు.

వివరాల్లోకి వెళితే.. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్.. రాట్లాంలో ఓ కార్యక్రమానికి హాజరయ్యేందుకు గురువారం రాత్రి రోడ్డు మార్గంలో తన కాన్వాయ్ తో బయల్దేరారు. ఈ క్రమంలో దోసిగావ్ అనే ప్రాంతంలో ఉన్న శక్తి ఫ్యూయెల్ పెట్రోల్ పంప్ వద్ద కాన్వాయ్ లోని వాహనాలన్నింటికీ డీజిల్ కొట్టించారు. అంతవరకూ అంతా బాగానే ఉంది.

ఆ తర్వాత కొంతదూరం ప్రయాణించగానే సీఎం కాన్వాయ్ లోని మొత్తం 19 వాహనాలు ఒక్కొక్కటిగా ఆగిపోసాగాయి. ముందుకు కదలకుండా మొరాయించాయి. దీంతో.. ఈ మార్గంలో ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. దీంతో ఆ వాహనాలను తోసుకుంటూ రోడ్డు పక్కకు తీసుకెళ్లారు. మరోవైపు విషయం తెలుసుకున్న స్థానిక యంత్రాంగం హుటాహుటిన అక్కడికి చేరుకుంది. ఈ క్రమంలో... ఎందుకు ఇలా జరిగిందనే విషయం తెలుసుకునేందుకు తీవ్రంగా ప్రయత్నించిన అనంతరం.. డీజిల్ ట్యాంక్ తెరిచిచూస్తే అందులో నీళ్లు కన్పించాయట. ఈ సమయంలో.. అంతకముందే వాహనాల్లో నింపిన డీజిల్ ను బయటకు తీయగా.. అందులో సగానికి సగం నీరు కలిపినట్లు గుర్తించారంట. దీంతో... అధికారులు వెంటనే ఆ పెట్రోల్ బంక్ వద్దకు వెళ్లి తనిఖీ చేయగా.. అప్పటికే ఆ బంక్ లో డీజిల్ కొట్టించుకున్న ఇతర వాహనదారులు కూడా ఇదేవిధమైన ఫిర్యాదులు చేయడం మొదలుపెట్టారంట. దీంతో... రంగంలోకి దిగిన సంబంధిత అధికారులు తనిఖీ చేసి, కల్తీని నిర్ధారించి, ఆ బంక్ ను సీజ్ చేసి, దర్యాప్తు చేపట్టారు. ఇక నడిరోడ్డుపై నిలబడిపోయిన సీఎం కోసం ఇండోర్ నుంచి మరో కాన్వాయ్ వెహికల్స్ ని రప్పించి.. కార్యక్రమంలో పాల్గొనడానికి ముందుకు కదిలారు! దీంతో.. ఏకంగా సీఎం వాహనాలకే నీళ్లు కలిపిన డీజిల్ పోసిన ఆ పెట్రోల్ బంక్ వ్యవహారం హాట్ టాపిక్ గా మారింది.

# ఇరాన్ వద్ద 400 కేజీల యురేనియం... ట్రంప్ నమ్మకం ఏమిటంటే..?



**హైదరాబాద్ పెన్ పవర్:**పశ్చిమాసియాలో భీకరంగా జరుగిన ఇజ్రాయెల్ – ఇరాన్ యుద్ధంలో అమెరికా ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా... ఇరాన్ లోని అణుకేంద్రాలపై ఇజ్రాయెల్, అమెరికా దేశాలు పెద్దఎత్తున దాడులు చేశాయి. ఈ దాడుల నేపథ్యంలో 60 శాతం శుద్ధి చేసిన 400 కిలోల యురేనియంను ముందుగానే అక్కడినుంచి తరలించినట్లు వస్తోన్న కథనాలు వైరల్ గా మారాయి. అటు ఇజ్రాయెల్, ఇటు ఇరాన్ లు అణుకేంద్రాలపై దాడులు చేసినప్పుడు ఎలాంటి ప్రమాదకర వాయువులు విడుదల కాలేదని అంటున్నారు. దీంతో.. ఆ అణుకేంద్రాల్లోని యురేనియం నాశనం అవ్వలేదా అనే చర్చా తెరపైకి వచ్చింది. మరోవైపు యురేనియంను ముందుగానే తరలించినట్లు టెహ్రాన్ చెబుతోందని అంటున్నారు. ఈ సమయంలో ట్రంప్ స్పందించారు. అవును.. ఇరాన్ లోని అణుకేంద్రాల్లో 60 శాతం శుద్ధి చేసిన 400 కిలోల యురేనియం వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. అణుకేంద్రాలపై దాడికి ముందే ఇరాన్ దాన్ని తరలించేసిందని చెబుతున్నారు. ఆ రహస్య స్థావరంపై తమకు సమాచారం ఉందని ఇజ్రాయెల్ చెబుతోంది. జూన్ 19న ఈ ప్రదేశంలో 16 ట్రక్కుల కదలికలను గుర్తించినట్లు చెబుతున్నారు. ఈ సమయంలో ఈ వ్యవహారంపై ట్రంప్ స్పందించారు. ఇందులో భాగంగా... ఆ ప్రాంతంలో ఉన్న కార్లు, చిన్నపాటి ట్రక్కులు అక్కడి పరికరాలను కప్పి ఉంచడానికి ప్రయత్నిస్తున్న కార్మికులవి మాత్రమే అని.. ఆ 400 కిలోల యురేనియంను అక్కడినుంచి తీసుకెళ్లలేదని.. అంత మొత్తాన్ని తరలించడం చాలా కష్టమని.. అందుకు చాలా సమయం పడుతుందని.. అంతేకాకుండా.. అది చాలా ప్రమాదకరం కూడా అని ట్రంప్ 'ట్రూత్' లో రాసుకొచ్చారు. ఇదే సమయంలో... ఈ విషయంపై స్పందించిన అమెరికా రక్షణశాఖ మంత్రి పీట్ హెగ్సెత్.. అవి అక్కడే ఉన్నాయా, వేరే చోటుకి తరలించారా అనే దానిపై తనకు కచ్చితమైన నిఘా సమాచారం లేదని అన్నారు. కాగా... ఇరాన్ న్యూక్లియర్ ప్లాంట్లలో 60 శాతం శుద్ధి చేసిన 400 కేజీల యురేనియం ఉందని.. దాన్ని కొన్నిరకాల ఆయుధాల్లో వాడి ఉండొచ్చని... దీనిని చిన్న కంటైనర్లలో, చివరికి కార్లలో కూడా పెట్టి తరలించవచ్చని నిపుణులు తెలిపారు. దీంతో.. పది బాంబులను తయారూ చేయొచ్చని వెల్లడించారు.

# సిబిల్ స్కోర్ లేదని ఉద్యోగం ఇవ్వని ఎస్.బీఐ.. సమర్థించిన హైకోర్టు



**హైదరాబాద్ పెన్ పవర్:**ఒకప్పుడు సిబిల్ స్కోర్ అనగానే మనకు వెంటనే రుణాలు, క్రెడిట్ కార్డుల లావాదేవీలు, బ్యాంకు రికార్డులు గుర్తుకు వచ్చేవి. కానీ ఇప్పుడు ఈ స్కోర్ కేవలం ఆర్థిక విషయాలకు పరిమితం కాకుండా.. ఉద్యోగ నియామకాలపై కూడా ప్రభావం చూపే స్థాయికి చేరింది. తాజాగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తీసుకున్న ఒక నిర్ణయం ఈ విషయాన్ని స్పష్టంగా చాటింది.

**అన్ని పరీక్షల్లో పాసైనా... ఉద్యోగం రద్దు**

తమిళనాడుకు చెందిన ఓ అభ్యర్థి SBIలో సర్కిల్ బేస్డ్ ఆఫీసర్ పోస్టుకు దరఖాస్తు చేశారు. ఆయన రాతపరీక్ష, ఇంటర్వ్యూ, మెడికల్ పరీక్ష, డాక్యుమెంట్ల వెరిఫికేషన్ వంటి నియామక ప్రక్రియలో అన్ని దశలను విజయవంతంగా పూర్తి చేసి.. 2021 మార్చి 16న నియామక పత్రం కూడా అందుకున్నారు. కానీ చివర్లో జరిగిన సిబిల్ రిపోర్ట్ పరిశీలనలో పలు ప్రతికూల అంశాలు వెలుగు చూశాయి.

**పాత రుణాలపై చెల్లింపుల లోపం, అధిక ఎంక్వైరీలు**

అభ్యర్థి గతంలో తీసుకున్న వ్యక్తిగత రుణాలు, క్రెడిట్ కార్డులు సకాలంలో చెల్లించకపోవడం, కొన్ని రుణాలు రైట్-ఆఫ్ చేయబడటం, న్యాయపరమైన చర్యలు మొదలవడం వంటి అంశాలు అతని క్రెడిట్ రిపోర్టుల్లో ఉన్నాయి. అంతేకాదు గత ఐదేళ్లలో 50కి పైగా రుణ ఎంక్వైరీలు కూడా నమోదు అయ్యాయి. దీంతో ఎస్బీఐ అతని నియామకాన్ని రద్దు చేసింది.

**కోర్టులో పోరాటం.. కానీ ఫలితం కలిసిరాలేదు**

ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా అభ్యర్థి మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు. తన రుణ బాకీలన్నీ తాను పూర్తిగా చెల్లించానని వాదించారు. కానీ ఎస్బీఐ తరపున న్యాయవాదులు, నియామక నోటిఫికేషన్‌లో క్లాజ్ 1(%జు%) ప్రకారం, ప్రతికూల క్రెడిట్ హిస్టరీ కలిగి ఉన్న అభ్యర్థులను ఉద్యోగానికి అనర్హులుగా ప్రకటించవచ్చని న్యాయస్థానానికి వివరించారు. బ్యాంకు ఉద్యోగులు ప్రజల డబ్బుతో వ్యవహరించే బాధ్యత కలిగి ఉండే వ్యక్తులు కావడంతో వారి ఆర్థిక వ్యవహారాల్లోనూ నిష్ట ఉండాలని పేర్కొన్నారు.

**హైకోర్టు తీర్పు.. ఎస్బీఐకి మద్దతు**

వాదనలు పరిశీలించిన మద్రాస్ హైకోర్టు, ఎస్బీఐ తీసుకున్న నిర్ణయాన్ని సమర్థించింది. అభ్యర్థికి ఉన్న క్రెడిట్ హిస్టరీ చూస్తే, అతనికి పబ్లిక్ డబ్బు నిర్వహించేందుకు అవసరమైన ఆర్థిక క్రమశిక్షణ లేదని స్పష్టం చేసింది. అందువల్ల ఎస్బీఐ నియామకాన్ని రద్దు చేయడం సరైనదేనని తీర్పు ఇచ్చింది.

**ఇకపై ఉద్యోగాలకు కూడా క్రెడిట్ స్కోర్ ముఖ్యం!**

ఈ ఘటన అనంతరం స్పష్టమవుతోంది ఇప్పటివరకు కేవలం రుణాల కోసం అనుకున్న సిబిల్ స్కోర్, ఉద్యోగ నియామకాలపై కూడా ప్రభావం చూపించబోతుంది. ముఖ్యంగా బ్యాంకింగ్, ఆర్థిక రంగాల్లో ఉద్యోగాలు ఆశిస్తున్న వారు తమ క్రెడిట్ హిస్టరీపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి. రుణాలు సకాలంలో చెల్లించాలి, అవసరమైన పరిమితిలోనే క్రెడిట్ వాడాలి. లేదంటే, సిబిల్ స్కోర్ బాగా పడిపోతుంది. అది ఉద్యోగ అవకాశాలను కూడా దూరం చేయగలదు.

# లా స్టూడెంట్ పై గ్యాంగ్ రేప్... కోల్ కతాలో అసలేం జరిగింది?

**హైదరాబాద్ పెన్ పవర్:**పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో ఇటీవల ఓ జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో.. మరోసారి అదేరాష్ట్రంలో కోల్ కతా లో అత్యంత ఘోరమైన ఘటన చోటుచేసుకుంది. ఇందులో భాగంగా ఓ న్యాయ విద్యార్థినిపై కాలేజీ క్యాంపస్ లోనే సామూహిక అత్యాచారం జరిగింది. ఈ కేసులో ముగ్గురుని అరెస్ట్ చేశారు.అవును... కస్బాలోని సౌత్ కోల్ కతా లా కాలేజ్ లో ఓ షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. ఇందులో భాగంగా... ఈనెల 25 రాత్రి 7:30 నుంచి 10:50 గంటల మధ్య ఓ విద్యార్థినిని కొందరు వ్యక్తులు బలవంతంగా సెక్యూరిటీ సిబ్బంది గదిలోకి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డారు. దీంతో ఈ ఘటనపై మరుసటిరోజు కేసు నమోదయ్యింది. రంగంలోకి దిగిన పోలీసులు ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు.

ఈ సందర్భంగా స్పందించిన పోలీసులు... ఈ ముగ్గురు నిందితుల్లో ఇద్దరు కళాశాల సిబ్బంది కాగా.. మరొకరు పూర్వ విద్యార్థి ఉన్నారని తెలిపారు. ప్రస్తుతం బాధితురాలికి ప్రాథమిక చికిత్స అందించి, వాంగ్మూలం తీసుకున్నామని.. ఘటనా స్థలాన్ని ఫోరెన్సిక్ సిబ్బంది పరిశీలిస్తున్నారని.. దీనిపై పూర్తిస్థాయి దర్యాప్తు జరుగుతుందని పేర్కొన్నారు.మరోవైపు ఈ ఘటన అప్పుడే రాజకీయ రంగు పులుముకుంది! ఈ ఘటనపై బీజేపీ నేతలు ఫైరవుతున్నారు. ఇందులో భాగంగా... బీజేపీ నేత అమిత్ మాలవీయా స్పందిస్తూ.. ఈ ఘటనను ఖండిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. నిందితుల్లో ఒకరు టీఎంసీ పార్టీకి చెందిన సభ్యుడు అని తెలుస్తోందని అన్నారు.



లా విద్యార్థినిపై కాలేజీలో సామూహిక అత్యాచారం జరిగిందని.. నిందితుల్లో ఒక పూర్వ విద్యార్థితో పాటు ఇద్దరు సిబ్బంది కూడా ఉన్నారని.. షాకింగ్ విషయం ఏమిటంటే.. నిందితుల్లో టీఎంసీ పార్టీకి చెందిన సభ్యుడు కూడా ఉన్నట్లు తెలుస్తోందని అన్నారు. ఆర్జీకర్ ఆస్పత్రిలో జరిగిన భయానక ఘటనను మరవకముందే మరో ఘటన చోటుచేసుకుందని మండిపడ్డారు.

ఈ సందర్భంగా... ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పాలనలో అక్కడి మహిళలకు భద్రత లేకుండా పోయిందని.. పశ్చిమ బెంగాల్ లో ఇలాంటి దారుణాలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయని అన్నారు. ఇదే సమయంలో.. బాధితురాలు, ఆమె కుటుంబ సభ్యులకు బీజేపీ అండగా ఉంటుందని.. ప్రతీ నిందితుడికీ శిక్షపడేవరకూ తమ పోరాటం ఆగదని 'ఎక్స్' లో రాసుకొచ్చారు.

**ఫిర్యాదులో బాధితురాలు సంచలన వ్యాఖ్యలు!:**

ఈ సందర్భంగా తన ఫిర్యాదులో కీలక విషయాలు వెల్లడించింది బాధితురాలు. ఇందులో భాగంగా... ఈ ఘటనలోని ప్రధాన నిందితుడు తనను పెళ్లి చేసుకోవాలని ప్రతిపాదించాడని.. అయితే, తనకు బాయ్ ఫ్రెండ్ ఉన్నాడని చెప్పి తిరస్కరించానని.. అప్పటినుంచి తనపై చాలా కోపంగా ఉంటున్నాడని ఆమె ఆరోపించింది.ఇదే సమయంలో... పోలీసులకు తన బాధను వివరిస్తూ.. నిందితుడు తనను బలవంతంగా గదిలోకి లాక్కెళ్లాడని.. తనను, తన ప్రియుడిని చంపుతానని బెదిరించాడని.. తన తల్లిదండ్రులను అరెస్టు చేయిస్తానని చెప్పాడని తెలిపింది. ఆ సమయంలో తాను అతడి కాళ్లు పట్టుకుని బ్రతిమాలినా వదలలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది.

# విశాఖ ఉక్కుకు పూర్వ వైభవం



**హైదరాబాద్ పెన్ పవర్:**విశాఖ ఉక్కు కర్మాగారానికి పూర్వవైభవం వస్తుందా అంటే డౌట్ ఎందుకు అంటున్నారు టీడీపీ కూటమి పెద్దలు. నిన్నటికి నిన్నే జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాజమండ్రి సభలో మాట్లాడుతూ విశాఖ ఉక్కుని ప్రైవేట్ పరం కాకుండా నిలబెట్టామని చెప్పారు. అది కేవలం డబుల్ ఇంజన్ సర్కార్ వల్లనే సాధ్యపడింది అని అన్నారు.ఇపుడు చూస్తే పరిణామాలు అలాగే ఉన్నాయి. విశాఖ స్టీల్ ప్లాంట్ లో బ్లాస్ట్ ఫర్నేస్ 3 తిరిగి ప్రారంభం అవుతోంది. ఇక చూస్తే ఇప్పటికే రెండు బ్లాస్ట్ పర్నేస్?లు పూర్తి ఆపరేషన్?లో కొనసాగుతున్నాయి. ఇపుడు మూడవ బ్లాస్ట్ ఫర్నేస్? ప్రారంభం అయితే కనుక పూర్తి సామర్థ్యానికి స్టీల్ ప్లాంటు సిద్ధమవుతుందని అధికారులు వెల్లడించారు.మరో వైపు చూస్తే కనుక ఈ మూడో బ్లాస్ట్ ఫర్నేస్?తో రోజుకు 20 వేల టన్నులకు పైగా స్టీల్ ఉత్పత్తి జరుగుతుందని తెలుస్తోంది. జూలై 9 నుంచి ఈ ఉత్పత్తి మొదలు అవుతుంది. కొద్ది నెలల క్రితం విశాఖ ఉక్కు కర్మాగారానికి కేంద్ర ప్రభుత్వం 11 వేల 440 కోట్ల రూపాయలు ఆర్థిక సాయం చేసిన సంగతి తెలిసిందే. ఆనాడే కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ మూడవ బ్లాస్ట్ ఫర్నేస్ ని తొందరలోనే ప్రారంభిస్తామని చెప్పారు.దానిని తగినట్లుగానే ఇపుడు అంతా జరుగుతోంది. దాంతో ఒక్కసారిగా విశాఖ ఉక్కు కర్మాగారం ఉత్పత్తి పెరగడమేకాకుండా దీంతో పాటుగా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలుకూడా మెరుగుపడతాయని స్టీల్ ప్లాంట్ అధికారులు చెబుతున్నారు.

విశాఖ స్టీల్ ప్లాంట్ లో మూడు బ్లాస్ట్ ఫర్నేస్ లు పనిచేయడం మొదలైతే కనుక ప్లాంట్ పక్కాగా లైన్ లోకి వచ్చినట్లే అని అంటున్నారు. మరో వైపు చూస్తే కాంట్రాక్ట్ కార్మికులను అయిదు వేల మంది దాకా తొలగించారని వారిని తిరిగి తీసుకోవాలని కోరుతున్నారు.అయితే ఉత్పత్తి సామర్థ్యం పెరిగితే తప్పకుండా తీసుకుంటామని ఉక్కు యాజమాన్యం చెబుతోది. దాంతో ఇపుడు మళ్ళీ చాలా మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అంటున్నారు. ఈ విశాఖ ఉక్కుకి ప్రపంచ స్థాయిలోనే నాణ్యతా ప్రమాణాల విషయంలో మంచి పేరు ఉంది.దాంతో ఉత్పత్తి ఎంత పెరిగితే అంత మార్కెట్ ఉంటుంది. దాంతో విశాఖ ఉక్కు లాభాల బాటన పట్టేందుకు సైతం అవకాశం ఉంటుంది అని అంటున్నారు. ఇక విశాఖ ఉక్కులో అవసరమైనంత మేరకే సిబ్బందిని కానీ కార్మికులను కానీ తీసుకొవడంతో పాటు మరో వైపు వారితోనే ఉత్పత్తి పెంచడం ద్వారా లాభాలను గడించాలని ప్లాంట్ పక్కా ప్రణాళికతో సిద్ధంగా ఉంది. అనవసర ఖర్చులను అదుపు చేయడంతో పాటు అనుత్పాదక వ్యయాన్ని నియంత్రించడం ద్వారానే ప్లాంట్ కి మంచి మనుగడ ఉంటుందని అంటున్నారు. ఆ దిశగా ఇపుడు వేగంగా అడుగులు పడుతున్నాయి.

# సీతక్కకు మావోయిస్టుల హెచ్చరికలు.. వెంటనే స్పందించిన మంత్రి!



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ మంత్రి, మావోయిస్టు మాజీ నేత సీతక్క అలియాస్ దనసరి అనసూయకు మావోయిస్టులు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఆదివాసీల హక్కులను ప్రభుత్వం కాలరాస్తున్నా, మంత్రిగా ఉన్న సీతక్క పట్టించుకోవడం లేదని ఆరోపించారు. మంత్రి సొంత నియోజకవర్గంలోనే ఆదివాసీలను అటవీ, పోలీసు అధికారులు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని మావోయిస్టులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై సీతక్క మౌనం వహిస్తున్నారని, కనీసం స్పందించడం లేదని మావోయిస్టులు తమ లేఖలో వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన పెసా, 1/70 అటవీ హక్కుల చట్టాన్ని సీతక్క మరచిపోయారా? అంటూ ప్రశ్నించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో సీతక్క కీలకంగా వ్యవహరిస్తున్నారు. మంత్రిగా ఉన్నప్పటికీ ఆమె సాదాసీదాగా వ్యవహరిస్తారని చెబుతారు. ఇక కరోనా సమయంలోనూ, ఆదివాసీ బిడ్డలు వరదల్లో చిక్కుకున్నప్పుడు సీతక్క అన్నీ తానై ఆదుకునేవారు. అయితే ఆమె మంత్రి అయిన తర్వాత ఆదివాసీలు పలు సమస్యలు ఎదుర్కుంటున్నట్లు మావోయిస్టులు ఆరోపిస్తున్నారు. రాష్ట్రంలోని ఆదివాసీల హక్కులు కాపాడే బాధ్యత మంత్రి సీతక్కదేనని గుర్తు చేశారు జీవో 49 ద్వారా కుమురం భీం జిల్లాలోని 339 ఆదివాసీ గ్రామాలను ఖాళీ చేయించాలని జరుగుతున్న పరిణామాలను మావోయిస్టులు తప్పుపట్టారు.

జీవో 49 వల్ల మూడు జిల్లాలు కనుమరుగువుతున్నాయని మావోయిస్టులు ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివాసీల హక్కులకు భంగం కలిగించే జీవో 49ను రద్దు చేయాలని మావోయిస్టులు డిమాండ్ చేశారు. అయితే మావోయిస్టుల హెచ్చరిక లేగలపై మంత్రి సీతక్క వెనువెంటే స్పందించారు. తన మూలాలను తానెప్పుడు మరచిపోలేదన్నారు. జీవో 49ను తాను వ్యతిరేకించానని గుర్తు చేశారు. మంత్రిగా ఉండి తమ పార్టీ ఎంపీ, ఎమ్మెల్యేలతో సమావేశం పెట్టానని వివరించారు. ఆ క్రమంలో ఆదివాసీల జోలికి వెళ్లవద్దని అటవీశాఖ అధికారులకు మంత్రి కొండా సురేఖతోపాటు తానూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు.